# కొవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్న మహిళలు

అడయార్, మార్చి 8: కరోనా వైరస్ మహమ్మారి సమయంలో తమపై అదనపు భారం పడినప్పటికీ.. ఆ వైరస్‌ను మహిళలు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని అమెరికాలోని బర్మింగ్‌హామ్‌లోని అలబామా విశ్వవిద్యాలయానికి చెందిన హెల్త్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నళిని సత్యకుమార్ గుర్తుచేశారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నగర శివారు ప్రాంతమైన పోరూర్‌లో ఉన్న శ్రీ రామచంద్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో జరిగాయి. ఈ వేడుకల్లో డాక్టర్ నళిని సత్యకుమార్ విర్చ్యువల్ కాల్‌లో పాల్గొని మాట్లాడారు.